01ATP28F_01ATP28F.qxd 28-04-2026 PM 11:27 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం 29 ఏప్రిల్ 2026 పేజీలు : 04

సౌత్ కోస్టల్ రైల్వే జోన్ కార్యాలయాన్ని సందర్శన...

కేంద్ర రైల్వేశాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

సమావేశంలో పాల్గొన్న రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

గుంతకల్ రైల్వే ఏప్రిల్ 28, ప్రభాతవార్త :

గుంతకల్ రైల్వే డివిజన్ విశాఖపట్నం వీఎంఆర్డీఏ కార్యాలయంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన సౌత్ కోస్టల్ రైల్వే జోన్ కార్యాలయాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర రైల్వేశాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్ అనంతరం కొత్త జోన్ కార్యకలాపాలు, ఏపీలో రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ సహా, ఏపీలోని ప్రాజెక్టులపై ప్రజెంటేషన్మరియు 2026 జూన్ 1వ తేదీ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభించేలా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలని కోరిన సీఎం కోరారు. నూతనంగా ఏర్పాటు అవుతోన్న దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో మరికొన్ని సెక్షన్లు విలీనం చేస్తూ కొన్ని పాలనా పరమైన మార్పులు చేయాలని రైల్వే మంత్రికి సియం విజ్ఞప్తి చేసారు. ఏపీ రాష్ట్ర పరిధిలోకి వచ్చే అరకు కొత్తవలస సెక్షన్, కర్నూలు డోన్ లను కొత్త జోన్‌లో కలపడం ద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని వెల్లడి రైల్ రూట్ డెన్సిటీ లేని కారణంగా లాజిస్టిక్స్ హబ్‌గా మారాలని ఏపీ నిర్దేశించుకున్న లక్ష్యాలకు ఇబ్బంది కలుగుతున్నట్టు స్పష్టం రాష్ట్రంలోని వివిధ పోర్టుల పరిధిలో ఉన్న ఇతర రాష్ట్రాల హింటర్ ల్యాండ్ ను కనెక్టు చేయాలని రైల్వే మంత్రికి చంద్రబాబు నాయుడు విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు మరియు కేంద్ర మంత్రులు మరియు దక్షిణ మధ్య, తూర్పు, దక్షిణ కోస్తా రైల్వే జోన్ల ఉన్నతాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనతోనే పేదరిక నిర్మూలన : ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

మహిళలకు మెగా చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే కాలువ

రాయదుర్గం ఏప్రిల్ 28 ప్రభాతవార్త

మహిళల ఆర్థిక స్వావలంబనతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. వెలుగు (సెర్ప్) ఆధ్వర్యంలో రాయదుర్గం డిడబ్ల్యుఎంఏ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా వెలుగు మహిళలకు సెల్ ఫోన్లు పంపిణీ, కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ, ఎస్సీ ఎస్టీ మహిళలకు రుణాలు మంజూరు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ... చంద్రబాబు నాయకత్వంలో మహిళా సంఘాల సభ్యులు స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తున్నదన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు మహిళల ముఖాల్లో కొత్త వెలుగు కనిపిస్తుందన్నారు. సమాజంలో గౌరవం, అభిమానం పెరుగుతుందనే భావన వ్యక్తమోతోందన్నారు. మహిళల అభివృద్ధి లేకుండా సమాజ అభివృద్ధి అసాధ్యమని స్పష్టం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మహిళా సంఘాలు మూల స్తంభాలుగా నిలుస్తున్నాయన్నారు. ప్రభుత్వ సహకారం, బ్యాంకుల ప్రోత్సాహంతో స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలపడుతున్నారని తెలిపారు. చిన్న పొదుపులు పెద్ద మార్పులకు దారితీస్తున్నాయని, మహిళల చేతుల్లో ఆర్థిక శక్తి పెరిగితే కుటుంబాల స్థితి మెరుగుపడుతుందన్నారు. మహిళల ఆదాయం పెరగడం వల్ల పిల్లల విద్య, ఆరోగ్యం వంటి కుటుంబ అంశాల్లో స్పష్టమైన మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలనలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, మహిళా సంఘాల ద్వారా గ్రామాల్లో స్వయం ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయని తెలిపారు. బ్యాంకు లింకేజీల ద్వారా మహిళలు వ్యాపార రంగంలో ముందుకు వస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలు వారికి ఆర్థిక బలం ఇస్తున్నాయని చెప్పారు. 2025 26లో దాదాపు రూ. 219కోట్ల రుణాలు మంజూరు చేశారన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో 5869 సంఘాల్లో 59,725 మంది సభ్యులు ఉన్నారన్నారు. ప్రస్తుతం 33 మంది మహిళలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున సబ్సీడీ రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అందులో 50 సబ్సిడీ, 10 లబ్ధిదారుల వాటా మినహాయిస్తే 40 శాతం బ్యాంకు రుణం ద్వారా అందుతుందన్నారు. గ్రామీణ మహిళలు చిన్న వ్యాపారాల ద్వారా ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. మహిళా సంఘాలు సామాజిక మార్పుకు దోహదపడుతున్నాయని, మహిళల ఆత్మవిశ్వాసం పెరిగితే సమాజంలో సానుకూల మార్పులు వస్తాయని అన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలని ప్రభుత్వం సంకల్పించిందని, వారికి శిక్షణతో పాటు మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. మహిళా సాధికారతే రాష్ట్ర అభివృద్ధికి మూలమని, మహిళలు ముందుకు వస్తే పేదరికం తగ్గడం ఖాయమని స్పష్టం చేశారు. ప్రతి మహిళ స్వయం సమృద్ధి సాధించే దిశగా అందరూ కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మండల పార్టీ అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లే రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హనుమంత రెడ్డి, బండి భారతి, కురుబ ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ పనిముట్లను ఉపయోగించుకొని జీవితాన్ని మెరుగుపరచుకోవాలి

పరిశ్రమల ఏర్పాటుతోనే జిల్లా అభివృద్ధిపరిశ్రమల అనుమతి ప్రక్రియ సరళీకరణ : జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి

పి ఎం విశ్వకర్మ పథకం ద్వారా ప్రభుత్వం అందించిన పనిముట్లను ఉపయోగించుకొని లబ్ధిదారులు తమ జీవితాలను మెరుగుపరుచుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆకాంక్షించారు. మంగళవారం కలెక్టరేట్ నందు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో కలెక్టర్ బిజీబిజీగా గడిపారు. ఇందులో భాగంగా కలెక్టరేట్ లోని మినీ కన్ఫారెన్స్ హాలు నందు జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో కుదుర్చుకున్న ఒప్పందాల మేరకు జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని రకాల అనుమతులను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.పరిశ్రమల స్థాపనకు దరఖాస్తు చేసుకున్న వారికి ఖిసింగిల్ డెస్క్ పోర్టల్‌ఖి ద్వారా వేగంగా అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన"పీఎం ఈ జి పి" "పీఎం విశ్వకర్మ" అమలు తీరును సమీక్షించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి యూనిట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒప్పందాలు కుదుర్చుకున్న పరిశ్రమలకు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఏపీఐఐసీ అధికారులను ఆదేశించారు.జిల్లాలో వివిధ పాలసీల కింద ప్రోత్సాహకాల కోసం దరఖాస్తు చేసుకున్న 13 పరిశ్రమలకు రాయితీలను మంజూరు చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా అభివృద్ధి సంస్థ మరియు జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 17 రకాల చేతివృత్తుల వారికి ప్రధానమంత్రి విశ్వకర్మ స్కీం కింద శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రధానమంత్రి విశ్వకర్మ ప్రోగ్రాం లో భాగంగా శిక్షణ పొందిన వారికి 15000 రూపాయల విలువ చేసే పనిముట్లు, ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా విశ్వకర్మల యొక్క ఆర్థిక అభివృద్ధి జరగటానికి, శిక్షణ పొందిన వారికి బ్యాంకుల ద్వారా లక్ష రూపాయల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన వారికి జిల్లా కలెక్టర్ చేతులమీదుగా సర్టిఫికెట్స్ ని పంపిణీ చేశారు. జిల్లాలో 7200 మందికి శిక్షణ ఇవ్వటం జరిగిందని, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి, వారి వారి విభాగాల విధంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా నేరుగా వారి ఇంటికే వారి పనిముట్లు చేర్చడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లాలో పరిశ్రమల స్థాపన, నిర్వహణకు ఇచ్చే స్థాపన అనుమతి, నిర్వహణ అనుమతి ప్రక్రియలను రాష్ట్ర ప్రభుత్వం సరళీకరించిందన్నారు. పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ సింగిల్ విండో వ్యవస్థ ద్వారా దరఖాస్తుల స్థితిని పారదర్శకంగా తెలుసుకోవచ్చనీ, పరిశ్రమల తీవ్రతను బట్టి రెడ్, ఆరెంజ్, గ్రీన్, వైట్ కేటగిరీలుగా విభజించి వేగంగా అనుమతులు జారీ చేయడం జరుగుతుందన్నారు. అర్హత ఉన్న పరిశ్రమలకు స్వయంచాలక పునరుద్ధరణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. నిర్దేశిత గడువులోనే అనుమతుల ప్రక్రియ పూర్తి చేస్తామని, మరింత వేగవంతం కావడానికి పారిశ్రామికవేత్తలు దరఖాస్తు సమయంలోనే నిర్దేశిత ఫీజులను వెంటనే చెల్లించాలనీ, అవసరమైన అన్ని ధ్రువపత్రాలను పూర్తిస్థాయిలో జత చేసి, నిబంధనల అనుసరణ నివేదికలను సకాలంలో సమర్పించాలన్నారు. దరఖాస్తు చేసిన తర్వాత పదే పదే మార్పులు చేయకుండా చూసుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమాలలో ఎల్ డి ఎం రమణకుమార్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజు , ఏపీఐఐసీ జడ్ఎం నాగకుమార్ కాలుష్య నియంత్రణ మండలి ఇ ఇ శశికళ, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ శిక్షణ ధ్రువపత్రాలను పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్

పెట్రోల్ సమస్య ఎక్కడాలేదు

ప్రజలు అపోహ పడవద్దు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం జిల్లాలో డీజిల్ మరియు పెట్రోల్ సరఫరా, ప్రస్తుత పరిస్థితులపై ప్రెస్ మీట్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్..జిల్లాలో ప్రస్తుతం 984 కిలోలీటర్ల పెట్రోల్ నిల్వ ఉంది. ఇది సగటు వినియోగం ప్రకారం కనీసం 4 రోజులకు సరిపోతుంది. పెట్రోల్ బంకుల్లో ఎటువంటి అక్రమాలు జరగకుండా తహశీల్దార్ల ద్వారా నిరంతరం తనిఖీలు చేయిస్తున్నాం.. పెద్ద పరిశ్రమలు మరియు లాజిస్టిక్ సంస్థలు రిటైల్ బంకుల నుండి కాకుండా నేరుగా కంపెనీల నుండే ఇంధనాన్ని తీసుకోవాలి.. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటాం.ఇంధన సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చూసేందుకు గుత్తి, గుంతకల్ మరియు కడపలోని ఆయిల్ ప్లాంట్ల వద్ద ముగ్గురు స్పెషల్ డెప్యూటీ కలెక్టర్లను నియమించాం.. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సిబ్బంది వారియ్ వీఆర్వోలు, పోలీస్ సిబ్బంది నిరంతరం వర్యవేక్షిస్తారు. కార్యక్రమంలో పాల్గొన్న అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తదితరులు..

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు

గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలన్నదే శాప్ ఆకాంక్ష : శాప్ ఎండి భరణి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న శాప్ వైస్ చైర్మన్, ఎండి భరణి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న శాప్ ఎండి

అనంతపురం పిటీ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

గ్రామీణ స్థాయి క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలన్నదే శాప్ ఆకాంక్ష అని ఆ దిశగా క్రీడా పోటీలను గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నిర్వహించడం జరుగుతోందని శాప్ ఎండి భరణి పేర్కొన్నారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి శాప్ లీగ్ ఫుట్ బాల్ పోటీలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు నిర్వహించే ఫుట్‌బాల్ పోటీలను శాప్ ఎండి భరణి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 18 జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారులు మార్చ్ పాస్ట్‌లో గౌరవ వందనం ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 3రోజులపాటు 18 జట్లు 1400 మంది క్రీడాకారులు పోటీలలో పాల్గొంటుండటం ఆనందంగా ఉందన్నారు. ఈ పోటీలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేసి జాతీయ స్థాయిలో నైపుణ్యత శిక్షణను అందించనున్నామన్నారు. అందులో భాగంగా టాటా సంస్థతో ఎంఓయు చేసుకున్నామని, ఫుట్‌బాల్, హామీ, ఆర్చరీ క్రీడాకారులను ఉన్నత స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. అదే విధంగా క్రీడాకారుల సౌలభ్యం కోసం ఎండను దృష్టిలో ఉంచుకుని ఉదయం, సాయంత్రం పూట మ్యాచ్‌లను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ పోటీల నిర్వహణకు ఆర్డిటి అందించిన సహకారానికి ఆమె కృతజ్ఞతలు తె లియజేశారు. తక్కువ సమయంలోనే ఏర్పాట్లను సమర్థవంతంగా పూర్తి చేసిన నిర్వాహకులను ఆమె ఈ సందర్భంగా అభినందించారు. శాప్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపులను నిర్వహించడం జరుగుతోందన్నారు. క్రీడాకారులకు శిక్షణను అందించేందుకు పిఈటీలు, కోచ్‌లు, సీనియర్ క్రీడాకారుల సహకారాన్ని తీసుకోవడం జరుగుతోందని ఆమె పేర్కొన్నారు. ప్రతి క్రీడాకారుడు ఈ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జగన్నాథ్‌రెడ్డి, వివిధ జిల్లాల డిఎస్‌డిఓలు మంజుళ, రాజు, కిషోర్, సురేంద్రబాబు, జగన్‌మోహన్‌రావు, ఆన్‌సెట్ ఇన్‌చార్జ్ మేనేజర్ శ్రీనివాసులు, స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీనివాసులు, ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు. తొలిరోజు జరిగిన మ్యాచ్‌లో అండర్-15 బాలుర విభాగంలో అనకాపల్లి, కృష్ణ జిల్లాలు విజయం సాధించగా, బాలికల విభాగంలో అన్నమయ్య, అనంతపురం జట్లు విజయం సాధించాయి. అదే విధంగా అండర్-21 బాలుర విభాగంలో కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాలు, బాలికల విభాగంలో అనంతపురం, విశాఖ పట్నం జట్లు విజయం సాధించాయి.

తలపడుతున్న బాలికల జట్లు

రాయలసీమ ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత వైసిపికి లేదు

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మంగళవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయలసీమకు సాగు మరియు త్రాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించగల నాయకత్వం నారా చంద్రబాబు నాయుడుదేనని ఎమ్మెల్యే పల్లె సింధూర స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పోలవరం సహా ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. రాయలసీమ రైతుల కోసం చేయాల్సిన కీలక ప్రాజెక్టులు నిలిచిపోయాయని, దాంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. గత ఐదేళ్లలో రాయలసీమ అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం చేసిన కృషి ఏమిటో ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రశ్నించారు. సాగునీటి సమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెందిన వైసీపీ నేతలు ఇప్పుడు విమర్శలు చేయడం సరికాదన్నారు. రాయలసీమ ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత వైసిపికి లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వెనుకబడిన రాయలసీమ జిల్లాలైన అనంతపురం ,సత్యసాయి, చిత్తూరు,అన్నమయ్య ,కడప, కర్నూల్ ,నంద్యాల జిల్లాలకు హంద్రీ నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను తీసుకొచ్చి చెరువులను నింపిన చరిత్ర కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కు దక్కుతుందన్నారు. అత్యంత కరువు ప్రాంతమైన రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు కూటమి ప్రభుత్వం బడ్జెట్లో రూ.30 వేల కోట్లు నిధులు కేటాయించిందన్నారు.

డ్రగ్స్ నియంత్రణ పై అవగాహనను పెంపొందించాలి

- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త

డ్రగ్స్ నియంత్రణ కొరకు ప్రజల్లో అవగాహన పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ జగదీష్ తో కలిసి వివిధ శాఖ అధికారులతో నా కార్డు జిల్లాస్థాయి వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా అనుమానాస్పద డ్రగ్స్ కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసు మరియు ఈగల్ అధికారులకు టోల్ ఫ్రీ నెంబర్ 1972 సమాచారం అందించాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల్లో నార్కోటిక్స్ వినియోగాన్ని నివారించేందుకు విద్యాశాఖ ద్వారా ప్రతినెల అవగాహన కార్యక్రమాలను ప్రణాళిక బద్ధంగా రూపొందించి పోలీసు మరియు ఈగల్ శాఖల అధికారుల తో సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్, తాడిపత్రి ఏ ఎస్ పి రోహిత్ చౌదరి కళ్యాణ్ దుర్గం డిఎస్పి రవిబాబు, గుంతకల్ డిఎస్పి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి రవికుమార్, ఇంచార్జ్ డిఎం శ్రీనివాసరావు బి సి ఆర్ వి విభాగం ఇన్స్పెక్టర్ వలి భాష ఈగల్ నోడల్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ జైపాల్ రెడ్డి ఈగల్ సెల్ సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

02ATP28_02ATP28.qxd 28-04-2026 PM 10:42 Page 1

బాలయ్య మాకు న్యాయం చేయండి

శెట్టిపల్లి గ్రామస్తుల ఆవేదన

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మహిళలు

హిందూపురం టౌన్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త

బాలయ్య మాకు న్యాయం చేయండి అంటూ చిలమత్తూరు మండలం శెట్టిపల్లి పంచాయతీకి చెందిన సుమారు 50 మంది తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హిందూపురం ప్రెస్ క్లబ్లో శెట్టిపల్లికి చెందిన మహిళలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన లలిత అనే మహిళ అంగన్వాడి ఆయా పోస్ట్ కు దరఖాస్తు చేసుకుంది ఆమెను ఎంపిక చేయాలంటే రూ రెండు లక్షలు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ మాజీ మండల కన్వీనర్ రంగారెడ్డి డబ్బులు డిమాండ్ చేసినట్లు బాధితులు ఆరోపించారు. తామంతా తెలుగుదేశం పార్టీకి చెందిన వారిని గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో మమ్మల్ని ఎంతో ఇబ్బంది పెట్టారని పార్టీ అధికారంలోకి వచ్చాక మాకు న్యాయం జరుగుతుందని ఎంతో ఆశతో ఎదురు చూసామని అయితే మాకు రంగారెడ్డి అన్ని విధాలుగా ఇబ్బంది పెడుతూ మాకు పార్టీలో ఎలాంటి న్యాయం జరగకుండా అడ్డుపడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో తమకు ఎలాంటి పనులు రాకుండా రంగారెడ్డి అడ్డుకుంటున్నాడని ఆరోపించారు. ఇదేంటని తాము ప్రశ్నిస్తే మీ గ్రామానికి చెందిన ఓట్లు మాకు అవసరంలేదని అసహనం వ్యక్తం చేసినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి వైయస్సార్సీపి హయాంలో తాము ఎంతో నష్టపోయి కేసులలో ఇరుక్కుని నానా ఇబ్బందులు పడ్డామని టిడిపి అధికారంలోకి వచ్చాక తమని ఇలా ఇబ్బందులకు గురిచేయడం సబబు కాదని అన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కాపునాడు పట్టణ అధ్యక్షుడిగా విశ్వ

హిందూపురం టౌన్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త

బలిజ విశ్వనాథ్

కాపునాడు హిందూపురం పట్టణ అధ్యక్షుడిగా హిందూపురం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బలిజ విశ్వనాథ్ ను నియమిస్తూ కాపునాడు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మహేష్ మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పట్టణ అధ్యక్షుడు విశ్వనాథ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బలిజలకు అన్ని రాజకీయ పార్టీలు అధిక సీట్లు కేటాయించే విధంగా కృషి చేస్తామని, శ్రీకృష్ణదేవరాయల జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని, పేద విద్యార్థుల చదువు కోసం, ఇతర సేవా కార్యక్రమాల్లో ముందుంటానని తెలిపారు. కాపునాడు పట్టణ అధ్యక్షుడిగా నన్ను ఎంపిక చేసిన కాపునాడు నాయకులకు పలువురికి కృతజ్ఞతలు తెలిపారు. కాపునాడు పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన విశ్వనాథ్ కు కాపునాడు నాయకులు, జనసేన నాయకులు, పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

ఖర్చులు తగ్గించుకోవాలంటే ప్రకృతి వ్యవసాయమే మార్గం: ఏవో వెంకట బ్రహ్మం

రొళ్ల ఏప్రిల్ 28(ప్రభాత వార్త)

విత్తన గులికల తయారీ విధానాలపై వివరిస్తున్న దృశ్యం

పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవాలంటే ప్రకృతి వ్యవసాయమే మార్గమని మండల వ్యవసాయ అధికారి వెంకట బ్రహ్మం, ఫీల్డ్ మాస్టర్ ట్రైనర్ హనుమంత రాయప్ప స్పష్టం చేశారు. మంగళ వారం మండలంలోని అలుపనపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం సాగుపై రైతు సేవ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ప్రధానంగా ఏ గ్రేడ్ ఏటీఎం, పీఎండి ఏఎస్ అంశాలపై వివరించారు. రైతులు రసాయన ఎరువులు,పురుగు మందుల వాడకాన్ని తగ్గించి భూమిని రక్షించుకోవాలంటే ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన పంటలు పండించే పద్ధతులపై అవగాహన కల్పించారు.రైతులకు న్యాచురల్ ఫార్మింగ్ తో పాటు భూసార పరీక్షలపై వివరించారు.ప్రకృతి సేద్యంలో వాడుతున్న కషాయాలు, ద్రావణాలు, గ్రోత్ ప్రమోటర్ యొక్క ఉపయోగాలు, తక్కువ ఖర్చుతో పురుగులు, తెగుళ్లను నివారించే చర్యలను వివరించి ఇన్పుట్ తయారీ విధానం, ఘన, ద్రవ విత్తన గుళికల తయారీ విధానాలపై కూడా ప్రదర్శనతో వివరించారు. అనంతరం రైతులు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ప్రదర్శించారు. రైతులు మూస పద్ధతిలో వ్యవసాయం చేస్తున్నారని, అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు పాటించి ప్రకృతి వ్యవసాయం చేసి ఆర్థిక చేయూతను పొందా లన్నారు.చివరగా ప్రకృతి వ్యవసాయంతో పండించిన క్యారెట్, బీట్రూట్ పంటలను పరిశీలించి రైతుకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విభాగం, గ్రామ వ్యవసాయ సహాయకులు,ఫీల్డ్ మాస్టర్ ట్రైనర్ ,తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ డీజిల్ పై ఆందోళన వద్దు

తహశీల్దార్ చంద్రశేఖర్

పెట్రోల్ బంక్ తనిఖీ చేస్తున్న తాహశీల్దార్ దృశ్యం

రొళ్ల ఏప్రిల్ 28(ప్రభాత వార్త)

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రొళ్ల మండలంలోనీ బాలాజీ కిసాన్ సేవ కేంద్రం, రత్నగిరిలోని భవాని కొల్లాపూరీ ఫ్యూయల్ స్టేషన్ పెట్రోల్ బంకులను స్థానిక తహసిల్దార్ చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బంకుల్లో ఇంధన నిల్వలు, విక్రయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఇంధనం కోసం వచ్చిన వినియోగదారులతో ముఖాముఖి మాట్లాడి పరిస్థితిపై ఆరా తీశారు. మండలంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని,ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మేరకు ఇంధన సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు అపోహలకు లోను కావద్దని, పెట్రోల్ బంకుల్లో సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు.ఎక్కడైనా సమస్యలు ఉంటే ఆయిల్ కంపెనీ వారిని సంప్రదించి స్టాక్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. తాహసిల్దార్ వెంట ఆర్ఐ గిరియప్ప, వీఆర్వో లక్ష్మీ నరసప్ప పాల్గొన్నారు.

వారపు సంత వేలం

రొద్దం. ఏప్రిల్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రమైన రొద్దం లోప్రతి శనివారం జరిగే వారపు సంత వేలం ప్రత్యేక అధికారి ఆనంద ప్రసాద్ అధ్యక్షతన30 వ తారీఖున గురువారం ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో వేలం జరుపడు తుందని డిప్యూటీ ఎంపీడీవో గోవిందప్ప ఒక ప్రకటనలో తెలియజేశాడు వేలంలో పాల్గొనేవారు 20 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఎవరైతే ఎక్కువ రేటు వేలంలో పాడతారో వారికి వారపు సంత సొంతమవుతుందని సగం డబ్బులు అదే రోజున చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశాడు.

ఘనంగా వైసిపి ఇన్చార్జ్ దీపిక జన్మదిన వేడుకలు

దీపికా వేణు రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

వృద్ధాశ్రమంలో అన్నదానం

హిందూపురం ఏప్రిల్ 28 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం అసెంబ్లీ ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఆ పార్టీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున జరిగిన వేడుకల్లో దీపిక కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దంపతులిద్దరిని కార్యకర్తలు నాయకులు ఘనంగా సన్మానించారు. జై జగన్.. జై జై దీపికమ్మ అంటూ కార్యకర్తలునినాదాలు చేశారు. పార్టీ కార్యాలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంతకుముందు వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేశారు. ఆ పార్టీ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు ఆసిఫ్, శివ, రామచంద్ర, నాయకులు నాగరాజు, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ల భాష తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సడ్లపల్లిలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శబరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 టెంకాయలు కొట్టారు. కార్యక్రమంలో ప్రణయ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పార్టీ కన్వీనర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భద్రతపై మహిళలకు అవగాహన

అగళి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ నరసింహుడు

మండల పరిధిలోని హనుమనపల్లి గ్రామంలో మంగళవారం మహిళా భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అగళి పోలీస్ స్టేషన్ ఇన్చార్జ్, రొళ్ల ఎస్ఐ నరసింహుడు హాజరయ్యారు. కార్యక్రమాన్ని హనుమనపల్లి పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మహిళలకు అనేక రకమైన చట్టాలు వర్తిస్తాయని అవి వారి కోసం ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భర్తలు తాగి వచ్చి ఇంటిలో గొడవలు సృష్టించినా, వేదించినా నేరుగా 100, 112 నెంబర్లకు కాల్ చేస్తే పోలీసులు వచ్చి రక్షణ కల్పిస్తామని తెలిపారు. అలాగే బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ కేంద్రం డాక్టర్ రవికార్తిక్, హెల్త్ సూపర్వైజర్, ఏఎస్ఐ వెంకటేషులు, సుందరయ్య, కార్యదర్శి రాజునాయక్, సుబ్బయ్య, ఆశావర్కర్లు, ఎంఎల్హెచ్పిలు, గ్రామస్తులు హాజరయ్యారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆర్ఎంపిలకు అవగాహన

ఆర్ఎంపిలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అగళి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ మంజువాని సమక్షంలో అగళి మండలం పరిధిలోని ఆర్ఎంపి లకు వేసవి కాలంలో కలిగే వ్యాధుల పై అవగాహన, జాగ్రత్తలు తీసుకోవడం బేసిక్ హెల్త్ ప్రొవైడర్స్ గా ఆర్ఎంపిల బాధ్యత గురించి తెలియజేస్తూ ప్రాథమిక చికిత్స మాత్రమే అందించాలని తమ పరిధి దాటి వచ్చిన రోగులను సంబంధిత పిహెచ్సికికి రిఫర్ చేయాలని, సూచిస్తూ ముఖ్యంగా వడదెబ్బ, నిర్జలీకరణ చాలా ప్రమాదకరం వాటిపై తగు సలహాలు ప్రజలకు రోగులకు సూచించాలని తెలియ జేశారు. ఆర్ఎంపిలు కూడా మేడమ్కి ధన్యవాదాలు తెలియ జేస్తూ ప్రథమ చికిత్స మాత్రమే అందిస్తామని తెలియజేశారు.

2 ఏళ్ళు దాటినా... కూటమి హామీలకు గ్రహణమే

- మే 1న జరిగే...మహాసంకల్ప గర్జన జయప్రదం చేయండి
- గోరంట్లలో పోస్టర్లు విడుదల చేసిన..జిల్లా అధ్యక్షులు నీలం అశోక్

పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

గోరంట్ల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

పాత పెన్షన్ విధానమే లక్ష్యంగా పోరాడుతున్న ఏపిసిపిఎస్ఈఏ సంఘం మే 1న కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాసంకల్ప గర్జనకు ఉద్యోగ ఉపాధ్యాయులంతా పెద్దఎత్తున తరలిరావాలని తెలియజేస్తూ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు నీలం అశోక్, గోరంట్ల మండల అధ్యక్షులు నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణల ఆధ్వర్యంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లతో మంగళవారం ప్రచారాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు దాటినా ఉద్యోగులకు ఇచ్చిన హామీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సిపిఎస్ సమస్యను పరిష్కరించడం, డిఏలు, ఐఆర్, పిఆర్సి ప్రకటించడం వంటి ఉద్యోగ సమస్యలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండటం తగదన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల సిపిఎస్ ఉద్యోగులందరూ ఏకమై సమర శంఖం పూరించాల్సిన సమయం ఆసన్నమైందని, కడపలో జరిగే ర్యాలీ నుండే ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు. ఇదే వేదికలో ఏపిటిఎఫ్ 1938 సత్యసాయి జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్న అనంతరం హాజరైన ఉద్యోగులందరి చేత కడప ర్యాలీకి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎస్ నాయకులు నాగభూషణ, రవీంద్ర, నరేష్, కిష్టప్ప, రాఘవేంద్ర, మదన్మోహన్, గంగాధరప్ప, శ్రీనివాసులు, అయ్యప్పనాయక్, ఏపిటిఎఫ్ 1938 నాయకులు నాగరాజు, సురేంద్ర, శ్రీరామ్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ ఎల్పియంలను దామాషా పద్ధతిలో పూర్తి చేయండి

శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

అధికారులతో చర్చిస్తున్న జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

బత్తలపల్లి ఏప్రిల్ 28 ప్రభాతవార్త

పూర్తికాని జాయింట్ ఎల్పీఎంల సమస్యలను దామాషా పద్ధతిలో పూర్తిచేయాలని శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ రెవిన్యూ అధికారులకు సూచించారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ బత్తలపల్లి మండలం, తంబాపురం గ్రామ సచివాలయంలో సంగాల గ్రామానికి సంబంధించిన ముసాయిదా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, ఈకేవైసీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పట్టాదారులతో మాట్లాడి వారు లేవనెత్తిన సమస్యలకు సమాధానమిచ్చారు. అంతేకాకుండా, పట్టాదారు పాస్ పుస్తకాల ముద్రణలో తప్పులు దొర్లకుండా చూడాలని, ముసాయిదా ఈకేవైసీ పురోగతిని సాధించాలని, సాధ్యమైన అన్ని జాయింట్ ఎల్పీఎంలను విభజించాలని, మిగిలిన, ఇష్టం లేని జాయింట్ ఎల్పీఎంలను దామాషా పద్ధతిలో పూర్తి చేయాలని సిబ్బంది, వీఆర్ఓలు, వీఎస్లందరికీ సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ స్వర్ణలత, డిప్యూటీ తాసిల్దార్ షణ్ముఖ కుమార్, సంఘాల సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి

గ్రంథాలయంలో సరస్వతి చిత్రపటానికి పూజ అనంతరం పోస్టర్లు ప్రదర్శిస్తున్న గ్రంథాలయ అధికారిణి రాజేశ్వరి

బత్తలపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

విద్యార్థుల కోసం గ్రంథాలయాలలో చేపట్టిన వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని బత్తలపల్లి శాఖా గ్రంథాలయ అధికారిణి రాజేశ్వరి కోరారు. వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులలో భాగంగా మంగళవారం స్థానిక శాఖ గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపును సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి, పూజలు నిర్వహించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు పుస్తకంపై బాల్యదశ నుంచే మక్కువ పెంచుకొని చదువుకోవాలన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్, కథలు చెప్పించడం, కథలు పుస్తకాలు చదివించడం. వారిలోని సృజనాత్మకతను పెంపొందించేలా డ్రాయింగ్, చెస్, ఆటలు మొదలైనవి నిర్వహించారు. నేటి నుంచి జూన్ 6వ తేదీ వరకు ప్రతి రోజు శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంల గ్రంథాలయ పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిద్రమత్తు వదలి ప్రజలకు గ్యాస్, పెట్రోల్, డీజిల్, కొరత తీర్చండి

జిల్లా కార్మిక ఉద్యోగ సంఘం అధ్యక్షులు బ్యాళ కాటమయ్య

బ్యాళ్ల కాటమయ్య

తాడిమర్రి ఏప్రిల్ 28 (ప్రభాతవార్త)

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత ఆలసత్వం వల్లే దేశంలో గ్యాస్, పెట్రోల్, డీజిల్, కొరత ఏర్పడి సామాన్యులు నడ్డి విరుస్తుందని శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ కార్మిక ఉద్యోగ సంఘం అధ్యక్షులు బ్యాళ్ల కాటమయ్య మండిపడ్డారు. ప్రధాని మోడీ అసమర్థత వల్లే దేశంలో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగిపోయి దేశంలో ఈ పరిస్థితి దాపరించిందని అన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత వల్ల రోజువారి కూలిలు మొదలుకొని రైతులు, వ్యాపారులు, ఆటో కార్మికులు, పాడి పరిశ్రమపై ఆధారపడి జీవించే అభాగ్యులు సైతం విలవిలలాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత వల్ల నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోయి సామాన్యుల జీవితాల్లో చీకట్లు అలుముకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విజనరీ ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్యాస్, డీజిల్, పెట్రోల్ కొరత లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిద్రమత్తు వదిలి దేశ ప్రజలకు అవసరమైన గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరతను తీర్చాలని లేనిపక్షంలో రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

వాతావరణ మార్పులకు అనుగుణంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు

ప్రకృతి వ్యవసాయంపై ఏఓ, ఆర్ఎస్కే సిబ్బంది అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బత్తలపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

ఎలినో ప్రభావం వలన జరిగే వాతావరణ మార్పులకు అనుగుణంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులకు అవగాహన కల్పించాలని ధర్మవరం డివిజన్ ఎంటి హరికుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ముష్టూరు యూనిట్ రాఘవంపల్లి గ్రామంలో గోరీతి శివయ్య పొలంలో పీఎండీఎస్, ఏటిఎం మోడల్ నందు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్మవరం డివిజన్లోని బత్తలపల్లి మండలంలోని మండల వ్యవసాయాధికారి ఓబిరెడ్డి ఆధ్వర్యంలో ఆర్ఎస్కే సిబ్బందికి, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హరికుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులకు అవగాహన కల్పించారు. హెచ్ఎంఎం. డిఆర్పి మోడల్స్, పీఎండీఎస్, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చే ఏటీఎం మోడల్స్, ఏ గ్రేడ్ మోడల్స్ వేయించాలని సూచించారు. హెచ్ఎంఎం. డిఆర్పి మోడల్ను డెమో ద్వారా అవగాహన కల్పించారు. పొలంలో ఏటిఎం మోడల్స్, పీఎండీఎస్ మోడల్స్ ను పరిశీలించి వాటి గురించి అవగాహన కల్పించారు. ఒక ఎకరం పొలంలో ప్రధాన పంటలు ఐదు రకాలు బయో డైవర్సిటీ 25 రకాలు ఐదు శాతం విత్తనాలను బీజామృతంతో విత్తనశుద్ధి చేసి ఫిలమైజేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఓ ఓబిరెడ్డి, ఎంటి హరికుమార్, ఎల్1 నరసింహులు, ఎఫ్ఎంటీలు గంగమ్మ, పార్వతి, ఎన్ఎఫ్ఎల్పు, ఐసీఆర్పీలు, సీడీఎఫ్ఎ టిఐసీఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు.

విలేకరి హత్యను ఖండించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

సమాజంలో నాల్గవ స్థంభంగా పిలవబడే జర్నలిస్టులను అత్యంత కిరాతకంగా దుండగులు హత్య చేయడాన్ని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. చిత్తూరు జిల్లా వి. కోట ఓ పత్రిక జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డిని దుండగులు మంగళవారం నడి రోడ్డుపై హత్య చేయడం అత్యంత దుర్మార్గమైన ,పిరికిపందల చర్యగా అభివర్ణించారు. నిత్యం ప్రజలకు ,ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఎంతో ధైర్యంగా నిర్భయంగా అక్రమాలను సమాజ వెలుగులోకి తీసుకొచ్చిన పాత్రికేయుడును హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. నడి బజార్లో పాత్రికేయుడిపై దాడి చేసి హత్యకు పాల్పడిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని వారు కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

శేష వాహనంపై ఊరేగిన శ్రీ సంగమేశ్వరుడు

శేష వాహనంపై ఊరేగుతున్న శ్రీ సంగమేశ్వరుడు

కొత్తచెరువు ఏప్రిల్ 28 ప్రభాతవార్త.

కొత్తచెరువు మండల కేంద్రంలో వెలసిన శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం ను మిరుమిట్లు గుళిపే విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించబడినది శ్రీ ప్రసన్న పార్వతి సమేత సంగమేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు మంగళవారం శేష వాహనం పై కమ్మ పాలెం పుర వీధులు గుండా ప్రత్యేకంగా అలంకరించబడిన పల్లకి పై ఉత్సవ మూర్తి విగ్రహాలు ఊరేగాయి ఈ సందర్భంగా గ్రామ ప్రజలు భక్తాతలు స్వామి వారికి కు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. నేడు సాయంత్రం 6 గంటలకు ప్రత్యేకంగా అలంకరించబడిన ఎడ్ల బండి పై నంది వాహనంపై ఉత్సవమూర్తి విగ్రహాలు ఊరేగింపబడతాయని ఆలయ ధర్మకర్తలు తెలిపారు

రాజప్ప మృతదేహానికి నివాళులర్పించిన ఉపాధి హామీ పథకం అధికారులు

శ్రీ సత్యసాయి జిల్లా, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి

రాజప్ప మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధి హామీ ఎపిఓ సూర్యనారాయణ

ఉపాధి హామీ పనులకై ఆటోలో వెళుతూ రోడ్డు ప్రమాదానికి గురై గాయపడి, మంగళవారం మృతి చెందిన రాజప్ప మృతదేహానికి ఉపాధి హామీ పథకం అధికారులు ఘనంగా నివాళులర్పించారు. వివరాల ప్రకారం కొత్తచెరువు మండలం తలమర్ల గ్రామపంచాయతీ అలమరులకు చెందిన రాజప్ప (60) అను వ్యక్తి ఈనెల 18వ తేదీన ఉదయం ఐదున్నర గంటలకు ఉపాధి హామీ పనుల కోసం ఆటోలో వెళుతుండగా ఎదురుగా ఆటో వచ్చి ఢీకొన్న సందర్భంలో ఆటోలో ఉన్న రాజప్ప కుడికాలుకు గాయమైంది. అతనిని పుట్టపర్తి సత్యసాయి హాస్పిటల్ కి తీసుకువెళ్లి చికిత్స చేయించి అనంతరం కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకువెళ్లారు. అప్పటినుండి మంచానపడ్డ ఆయన రెండు మూడు సార్లు వైద్యుల సలహా మేరకు పుట్టపర్తి సూపర్ హాస్పిటల్ కు వెళ్లి చికిత్స చేయించుకోవడం జరిగింది. ఆ క్రమంలో మంగళవారం ఉదయం చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి వెళ్ళుతుండగా మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతదేహానికి నివాళులర్పించిన వారిలో ఉపాధి హామీ అదనపు కార్యక్రమాధికారి సూర్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్ సీతారాం నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ మారుతీ ప్రసాద్, స్థానిక నాయకులు వెంకటరెడ్డిలు ఉన్నారు.

మాజీ సర్పంచ్ తోటలో చీనీ చెట్ల నరికివేత

నరికిన చీని చెట్లను చూపుతున్న రైతు నారాయణస్వామి

తాడిమర్రి ఏప్రిల్ 28 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని నార్సింపల్లి గ్రామంలో మంగళవారం వైసీపీ నాయకులు మాజీ సర్పంచ్ మంజుల నారాయణస్వామికి చెందిన 12 చీనీ చెట్లనుగుర్తు తెలియని వ్యక్తులు నరికి వేశారు. గతనాలుగు సంవత్సరాలుగా కంటికి రెప్పలా కాపాడుతూ వచ్చిన చీనీచెట్లను కాపుకు వచ్చిన సమయంలో దుండగులు నరికి వేయడంతో రైతు నారాయణస్వామి కన్నీరు మున్నీరయ్యారు. తమకు గ్రామంలో ఎవరితోనూ మనస్పర్థలు గాని గొడవలు గాని లేవని అలాంటప్పుడు తమ చెట్లను ఎందుకు నరకాల్సి వచ్చిందో అర్థం కావడం లేదని ఆవేదన చెందారు. చెట్లను నరికిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని అలాగే తమకు జరిగిన నష్టానికి పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు 2వసారి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం

అమరాపురం ఏప్రిల్ 28 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి బుధవారం రెండోసారి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నందు చేపట్టనున్నారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నేత మంత్రి నారా లోకేష్ మరియు రాష్ట్ర టిడిపి నాయకుల సమక్షంలో మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ప్రమాణ స్వీకారం చేనున్నారు. మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పట్టున్న నాయకుడు మరియు పార్టీ బలోపేతం తో పాటు నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తో పాటు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కృషి చేసే నాయకుడిగా తను ఎక్కడున్నా తనను నమ్ముకున్న నాయకులను కార్యకర్తలను పేరు పెట్టి పిలిచి ఆప్యాయతగా పలకరించే మనస్తత్వం కలిగిన నాయకుడిగా నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్సీకి పేరు ఉంది. అలాంటి నాయకుడు రెండోసారి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పదవి చేపట్టడం పట్ల స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు ప్రత్యేక చొరవ తీసుకొని ఉమ్మడి అనంతపురం జిల్లాలో మంచి పట్టున్న నాయకుడుగా పేరుగాంచిన గుండుమల తిప్పేస్వామికి నామినేటెడ్ పదవుల్లో స్థానం కల్పించాలని మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కోరుచున్నారు

కాలువ పూడిక తొలగింపు.. చివరి ఆయకట్టుకు నీటి భరోసా

- రైతన్నలకు మేలు కల్పించనున్న జలధార జల హారతి పనులు

పూడిక తీత పనులను చేయిస్తున్న దృశ్యాలు

అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో
ప్రతి నీటి బొట్టు విలువైనదే.. ఆ ప్రతి నీటి బొట్టు వృథా కాకుండా ప్రతి రైతు పొలము చేరేందుకు, రైతు కుటుంబాలకు బంగారు భవిష్యత్తు అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలధార జలహారతి కార్యక్రమం కింద పనులను అనంతపురం జిల్లాలో విస్తృతంగా చేపడుతున్నారు. ఇందులో భాగంగా అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలంలోని గ్రామం గార్లదిన్నె గ్రామపంచాయతీ పరిధిలో నీటి సరఫరా కాలువ పూడిక తీయడం పనులు వేగంగా చేపడుతున్నారు. ఈ నీటి సరఫరా కాలువ సుమారు 2 కిలోమీటర్లు ఉంటుంది. అయితే ఉపాధి హామీ పథకం ద్వారా 1,000 మీటర్ల మేర పొడువు పూడిక తీయడం జరుగుతోంది. పూడిక తీయడం వల్ల కాలువ సుమారు 1.5 మీటర్ల ఎత్తున నీరు సరఫరా అవుతుంది. ఈ పూడిక తీయడం కోసం ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా సుమారు 2.5 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఈ కార్యక్రమం వల్ల సుమారు 200 మంది రైతులు గ్రామంలో లబ్ధి పొందుతారు. నీటి సరఫరా నిలిచిపోయిన సందర్భంలో దగ్గరలో ఉండే భోరు బావులు ఎండిపోకుండా రైతులు రెండు పంటలు పండించే అవకాశం కలుగుతుంది. భూగర్భ జలాలు పెంపొందించేందుకు దోహదపడుతుందని గ్రామస్తులు తెలిపారు. భూగర్భ జలాలు పెరిగి రైతులు ఇక నీటి కోసం ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు. ఒకే పంటకే పరిమితమైన భూములు ఇక రెండో పంటకు కూడా సిద్ధమవుతున్నాయి. ప్రజలు మరియు పశు సంపదకు జీవం పోస్తోంది. ఒకప్పుడు కొంతమంది రైతులు మాత్రమే నీటిని వినియోగించడం వల్ల మిగిలిన రైతులు వారి భూములను బీడుగా ఉంచుకోవడము జరిగేది. ఈ పూడిక తీయడం వల్ల అందరూ సంతోషంగా ఉన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం ద్వారా పని చేస్తున్న కూలీలు మాట్లాడుతూ మేము చేస్తున్న ఈ పనుల వల్ల రైతులకు ఎంతో ఉపయోగపడుతుంది. మాకు ఉపాధి లభించడంతో పాటు, మా గ్రామాల్లో పచ్చిక బయలు పచ్చగా మారడం ఎంతో ఆనందంగా ఉంది" అని వారు గర్వంగా చెప్పారు.

హనీ ట్రాప్‌లో పోలీసులపైనే కాకుండా పాత్రదారులపై కూడా చర్యలు తీసుకోండి

- మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త
అనంతపురం జిల్లాలో వెలుగు చూసిన హనీ ట్రాప్ ఘటనలో ప్రమేయం ఉన్న పోలీసులపై చర్యలు తీసుకున్నారని, పాత్ర దారులు కాకుండా సూత్రదారులను కూడా పట్టుకోవాలని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. హనీ ట్రాప్ దందా వెలుగులోకి రావడంతో రాష్ట్రమంతా జిల్లా వైపు చూస్తోందన్నారు. అనంత; పురం జిల్లాకు ఎంతో చరిత్ర ఉందని సత్యసాయి బాబా, ఫ్వాదర్ విన్సెంట్, తరిమెల నాగిరెడ్డి వంటి కారణ జన్ముల సేవలు గుర్తిస్తారన్నారు. అదే విధంగా ఫ్యాక్షన్ జిల్లా అయి కూడా గుర్తింపు ఉందని ఫ్యాక్షన్ మరకలు అంటించిన వ్యక్తులు చరిత్రలో కలసిపోయినా వారి ఆనవాల్లు జిల్లాకు మచ్చని తెచ్చేటువంటి అనేక కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శించారు. అమాయకులను మభ్య పెట్టి ముగ్గులోకి లాగి నూడ్ వీడియోలు తీసి, ఫోటోలు తీసి బెదిరించి డబ్బులు వసూలు చేయడం, బాండ్లు రాయించుకోవడం వంటి ముఠా జిల్లాలో పని చేస్తోందన్నారు. ఆలస్యంగానైనా జిల్లా పోలీసు యంత్రాంగం స్పందించి హనీ ట్రాప్ ముఠాను అరెస్టు చేయడం, అందులో భాగమైన పోలీసులపై చర్యలు తీసుకోవడం హర్షించ దగ్గ విషయమన్నారు. అయితే వీరు కేవలం పాత్ర దారులు మాత్రమే నని, సూత్రదారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత బంధువుల ప్రమేయం ఉందని ప్రచారం జరుగుతోందని, ఫోన్‌కాల్స్, వాట్సాప్ ఛాటింగ్‌లు తెప్పించినా అవి బయటపడుతాయన్నారు. అదే విధంగా రంగమ్మ చరిత్ర దారుణంగా ఉందని వారి కుటుంబీకులకు నేర చరిత్ర ఉందన్నారు. వీటన్నింటిపై పూర్తిస్థాయిలో జిల్లా ఎస్పీ, డిఐజిలు నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే సిబిఐ విచారణ చేయించి జిల్లాను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసిపి సంయుక్త కార్యదర్శి రంగంపేట గోపాల్‌రెడ్డి, జడ్పిటిసి జూటూరు చంద్ర, పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

.తెలంగాణ డిజిపిని కలిసిన కెయండి.జునైద్

అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో
తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా నియమితులైన సి.వి.ఆనంద్‌ని అనంతపురం క్రీసెంట్ విద్యా సంస్థల కార్యదర్శి పారిశ్రామికవేత్త కె.యం.డి.జునైద్ (రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కె.యం.షకీల్ షఫీ కుమారుడు) కలిసిన పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

చంద్రబాబు బలం.. కమ్మదళం..కాలవ గళమా?

-వైయస్సార్సీపి బీసీ గళం సభ విజయవంతాన్ని జీర్ణించుకోలేని తెలుగుదేశం పార్టీ శ్రేణులు

కె.వి రమణ

అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో
చంద్రబాబు బలం.. కమ్మదళం..కాలవ గళమా..? అని ఇటీవల నిర్వహించిన వైయస్సార్సీపి బీసీ గళం సభ విజయవంతాన్ని జీర్ణించుకోలేని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇష్టం వచ్చినట్లు మాటల యుద్దానికి దిగుతున్నారని వైఎస్‌ఆర్‌సిపి జోనల్ అధికార ప్రతినిధి కె.వి రమణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. రాష్ట్ర చరిత్రలో నా ఎ స్సీ, నా ఎస్టి, నా బిసి అని ప్రకటించే దమ్ము ఉన్న నాయ కుడు మీకు ఎవరైనా కనపడ్డారా? మీ నాయకుడు చంద్రబాబు చెప్ప గలరా? పెత్తందారులకు పేదలకు మధ్య యుద్ధం వైయస్సార్సీపి చేస్తుంది (క్లాస్ వార్) అని ప్రకటించే దమ్ము తెలుగుదేశం పార్టీకి ఉందా? హత్యా రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ తెలుగుదేశం, దాని పుట్టుకలోనే హత్యా రాజకీయాలు కనబడతాయి. చుండూరులో ఎవరు ఎవరిని చంపి మూటలు కట్టారో జర్నలిస్టుగా పని చేసిన మీకు తెలియవా? చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకున్నట్లు ఎన్టీఆర్ పేరు చెప్పుకోవడం కాదు, మీ పార్టీ వ్యవస్థాపకులు ఎవరో ఈ సామాజిక వర్గానికి చెందినవారో తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పాలి. ప్రతి పార్టీకి అన్ని విభాగాలు ఉంటాయి అలాగే వైసిపికి, టిడిపికి కూడా బీసీ విభాగాలు ఉం టాయి, అలాం టప్పుడు నూటి కి నూరు శాతం బీసీలే ఉండాలి ఆ విభాగాల మీటింగ్‌లకు బీసీలు మాత్రమే రావాలంటున్న టిడిపి నాయకులు ఎన్నికలకు ముందు ఆ తరువాత టిడిపి నిర్వహించిన సభలలో ఇతర సామాజిక వర్గాలు లేరని ప్రకటించగలరా ? అలా జరిగి ఉంటే నిన్నటి దినం ప్రెస్లో మాట్లాడిన టిడిపి నాయకులు కమ్మ వాళ్ళు స్థాపించిన టిడిపి పార్టీకి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్ సంక్షేమం అభివృద్ధిని బహుజనుల ఇళ్ల వద్దకు చేర్చి బహుజనుల ఆత్మగౌరవాన్ని పెంచితే నేడు మీరు రేషన్ వదులుకొని పెట్రోల్ వరకు పేదలను క్యూలో నిలబెట్టి అవమానిస్తుంటే సిగ్గుపడాలి. బీసీల సభలకు బీసీలకు మద్దతుగా బీసీలే రావాలన్న ఆదిమ కాలం నాటి మా టలు పక్కన పెట్టాలి, బీసీలకు తోడుగా, నీడగా, మద్ద తుగా వచ్చే అన్ని సామాజిక వర్గాలను కలుపు కోవా లన్న సామాజిక స్పృహ తెలుగుదేశం పార్టీ నాయకులకు లేకపోవడం బాధాకరం అని కెవి రమణ పేర్కొన్నారు.

మీడియాపై దాడులు ప్రజాస్వామ్యానికి ముప్పు..!

- జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి హత్యను ఖండించిన - రాప్తాడు మీడియా సభ్యులు

రాప్తాడు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త
చిత్తూరు జిల్లా వి.కొత్తకోటలో ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డిపై గంధం స్మగ్లర్లు దాడికి యత్నించిన ఘట నను సీనియర్ జర్నలిస్ట్ చవ్వల రామకృష్ణ (10 టీవీ) సాకే భాస్కర్ (వార్త), సుంకర మహేష్, అవిలిగొండ నల్లప్ప తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మీడియాపై జరుగుతున్న దాడులను కఠినం గా అణచివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ.. గంధం స్మగ్లింగ్ వంటి అక్రమ కార్యకలా పాలను వెలుగులోకి తీసుకువస్తూ, ప్రజలకు నిజాలను తెలియజేస్తున్న విలేకరులపై దాడులకు పాల్పడటం అనేది అత్యంత దారుణమని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వా మ్య విలువలను తుంచివేసే ప్రయత్నమని, మీడియా స్వేచ్ఛను అణచివేయాలనే దురుద్దేశంతో జరుగుతున్నాయని విమర్శించారు. మీడియా స్వేచ్ఛను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వం ప్రత్యేకంగా బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఈ ఘటనకు పాల్పడిన స్మగ్లర్లను వెంటనే గుర్తించి అరెస్టు చేసి, కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. ఇకపై రాష్ట్రంలో ఎక్కడైనా విలేకరు లపై దాడులు, బెదిరింపులు, అణచివేత చర్యలు కొనసా గితే జేఏపీ ఆర్గనైజేషన్ తీవ్ర స్థాయిలో పోరాటం చేపడు తుందని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు నిర్వహించేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. మీడియా స్వేచ్ఛను కాపాడటంలో ఎటువంటి రాజీ ఉండదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఘాటుగా హెచ్చరించారు.

రిలయన్స్ పెట్రోల్ బంకులో 24 గంటలు సేవలు

- వాహనదారులు ఆందోళన చెందవద్దు

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త
జిల్లా కేంద్రమైన అనంతపురంలోని తపోవనంలో గల రిలయన్స్ జియో బీపీ పెట్రోల్ బంకు ఆపరేటర్ వంశీకృష్ణ వాహనదారులకు భారీ ఊరట అందిస్తున్నారు. పలు పెట్రోల్ బంకుల్లో ఇంధనం అందుబాటులో లేక వాహనదారులు బారులు తీరుతున్న సమయంలో రిలయన్స్ జియో బీపీ పెట్రోల్ బంకు సంస్థ అధికారులతో మాట్లాడి జిల్లాలోని పలు మండలాలలో వాహనదారులకు కూడా డీజిల్, పెట్రోల్ అందుబాటులో ఉంచి తమ సేవాభావాలను చాటుకున్నారు. రవాణా వ్యాపార అవసరాల కోసం డీజిల్‌పై నిత్యం ఆధారపడే రైతులు, ఆటోడ్రైవర్లు, లారీ యజ మానులు, టాక్సీ ఓనర్లకు, ఇతర వాహనాలకు రిలయన్స్ జియో బీపీ పెట్రోల్ బంకు చొరవతో ఊపిరి పీల్చుకున్నారు. అదేవిధంగా వాహనదారులకు ఆపరేటర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో తీవ్ర ఎండలో ఉన్న వాహనాదారులకు వారి సిబ్బందితో తాగడానికి వాటర్ అందించడం పట్ల వాహనదారులు రిలయన్స్ జియో బీపీ పెట్రోల్ బంకు నిర్వాహకులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రారంభమైన వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న గ్రంథాలయ అధికారి మస్తాన్‌వలి

తనకల్లు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త
తనకల్లు శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ శిబిరాలు జూన్ 6 వరకు కొనసాగనున్నట్లు గ్రంథాలయ అధికారి మస్తాన్‌వలి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ గ్రంథాలయ అధికారి ఎస్.ఇ మామ్‌సాబ్ హాజరయ్యారు. ఇందులో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు గ్రంథాలయంను పరిచయం చేయడం, గ్రంథాలయంలోని కథల పుస్తకాలు, మహనుభావుల జీవిత చరిత్రలు, సైన్స్, క్విజ్, పురాణాలు, చరిత్ర, ఉద్యోగాల కాంపిటీషన్స్ వంటి అనేక రకమైన పుస్తకాలను చదువుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వారు కోరారు. విద్యార్థిని, విద్యార్థులు ఈ వేసవి విజ్ఞాన శిబిరాల్లో పాల్గొని గ్రాంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి రూ.10 వేలు జరిమానా

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త
తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వ్యక్తికి తాడిపత్రి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ప్రభావతి 10 వేల రూపాయల జరిమానా విధించినట్లు రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం గోరుమానిపల్లికి చెందిన నరిగ నగేష్ అనే ట్రాక్టర్ డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడడం జరిగిందన్నారు. అతన్ని కోర్టుకు హాజరుపర్చగా మోటారు వాహనాల చట్టం కింద ముద్దాయి నరిగ నగేష్‌కు 10 వేల రూపాయలు జరిమానాతో పాటు సాయంత్రం వరకు కోర్టు ప్రాంగణంలో ఉండే విధంగా శిక్ష విధించడం జరిగిందన్నారు. కావున ఎవరైనా డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.

బైండోవర్ ఉల్లంఘించిన ఇరువురికి 14 రోజులు రిమాండ్

యల్లనూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త
బైండోవర్ ఉల్లంఘించిన యల్లనూరు మండలం బొప్పేపల్లి గ్రామానికి ఇరువురికి 14 రోజుల పాటు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. ఈ సందర ్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బొప్పేపల్లి గ్రామానికి చెందిన ఆరవేటి నాగరాజు, ఆరవేటి నారాయణస్వామిలు గత ఏడాది మే 5వతేదీన తహశీల్దార్ ముందు బైండోవర్ చేయించడం జరిగిందన్నారు. బైండోవర్ చేసిన తరువాత కూడా వారు క్రిమినల్ కేసులో ఇన్వాల్ కావడంతో వారిని తహశీల్దార్ రాము ఎదుట మంగళవారం హాజరుపరచగా 14 రోజుల పాటు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు. ముద్దాయిలను తాడిపత్రి సబ్‌జైలుకు తరలించారు.

వేసవి శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగపరచుకోవాలి

చెస్ ఆడుతున్న విద్యార్థులు

పుట్లూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త
వేసవి శిక్షణా కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పుట్లూరు శాఖ గ్రంథాలయం అధికారి ఏవి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గ్రంథాలయంలో సమ్మర్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్, నీతి కథలు చెప్పించడం జరిగింది. అలాగే చెస్ నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు వేసవి శిక్షణా కార్యక్రమాలును సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు నీతి కథలు చదివించడం, క్యారమ్ బోర్డు, చెస్, లుడో, చిత్రలేఖనం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రంలో విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లపై సామాజిక తనిఖీ

పుట్లూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త
మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో మే 2025 నుండి ఈ ఏడాది ఫిబ్రవరి వరకు వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ప్రభుత్వం పంపిణీ చేసిన పెన్షన్లపై సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ అలివేలమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం పి.వెంగన్నపల్లి, మే 2న పుట్లూరు. 11న వెల్లుట్ల, 14న జంగంరెడ్డిపేట, 18న కుమ్మనమల, 21న చెర్లోపల్లి, 26న దోసలేడు, 28న శనగలగూడూరు, మే 1న ఏ.కొండాపురం, 4న అరకటివేముల, 7న రంగరాజుకుంట, 8న చాలవేముల, 13న కడవకల్లు, 21న గరుగుచింతలపల్లి, 28న మడ్డిపల్లి, జూన్ 1న మడుగుపల్లి, 2న సూరేపల్లి, 5న కోమటికుంట్ల పంచాయతీల్లో సామాజిక తనిఖీ డిఆర్‌పిలు తనిఖీ చేసి ఆయా పంచాయతీల్లోనే గ్రామసభలు నిర్వహించి వివరాలు సేకరించడం జరుగుతుందని ఎంపిడిఓ తెలిపారు. కావునా మండలంలోని పెన్షనర్లు సహకరించాలని ఆమె కోరారు.

ప్రారంభమైన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు



నరసింహస్వామిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త
తాడిపత్రి మండలం ఓబులేసుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం అర్చకులు యోగానం దశర్మ ఆధ్వర్యంలో విశ్వక్సే నారాధాన, భగవత్‌వాసుదేవ పుణ్యాహవాచనము, మహాకుం భస్థాపన, సాయంత్రం ధ్వజారోహణము, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి శేషవాహనంపై విహరించారు. పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం హాజరైన భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు, భక్తులు పాల్గొన్నారు.

డీజిల్, పెట్రోల్ కొరత లేకుండా చూడండి

యాడికి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త
డీజిల్, పెట్రోల్ కొరత లేకుండా చూడాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు మంగళవారం డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత వారం రోజులుగా డీజిల్ లేక వాహనదారులు, రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. మొన్నటి దాకా గ్యాస్ కోసం బారులు తిరే వారని ప్రస్తుతం డీజిల్ కోసం బారులు తీరుతున్నారన్నారు. జిల్లా అధికారులు మాత్రం డీజిల్ కొరత లేదని ప్రకటిస్తున్నారన్నారు. తాము స్వయంగా పెట్రోల్ బంకులోకి వెళ్లి చూడగా పెట్రోల్ ఉంది కానీ డీజిల్ లేదు అంటున్నారన్నారు, డీజిల్ లేక తోటలకు ట్యాంకర్లతో నీటి సరఫరాకు రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. రవాణా వ్యవస్థ ఇబ్బందిగా మారిందన్నారు. కావునా డీజిల్ కొరతను నియంత్రించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు మాదిగ, మండల అధికార ప్రతినిధి చిటికెల చిరంజీవి మాదిగ, ప్రధాన కార్యదర్శి జానకిరాముడు మాదిగ, శ్రీనివాసులు మాదిగ, కంబన్న మాదిగ, విశ్వం మాదిగ, రాజేష్ మాదిగ, నారాయణస్వామి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

డీజిల్ బంకులను తనిఖీ చేసిన తహశీల్దార్

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త
తాడిపత్రిలోని పలు సంస్థల డీజిల్ బంకులను మంగళవారం తహశీల్దార్ సోమశేఖర్, సిఎస్‌డిటి మల్లేష్‌ప్రసాద్‌లు ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వారు తాడిపత్రి మండల పరిధిలోని వివిధ భారీ పరిశ్రమలు మరియు ప్రభుత్వ సంస్థలు తమ సొంత రవాణా అవసరాల కోసం నిర్వహిస్తున్న డీజిల్ వినియోగ కేంద్రాలను వారు తనిఖీ చేశారు. డీజిల్ నిల్వలు మరియు సరఫరాలో నిబంధనల ఉల్లంఘనలు ఏవైనా ఉన్నాయా అనే కోణంలో తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా అల్ట్రాటెక్ సిమెంట్స్, అదానీ సిమెంట్స్, ఏపీఎస్‌ఆర్టీసీ డిపో, ఆర్జాస్ స్టీల్స్, మెగా ఇంజనీరింగ్ సంస్థల్లో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ స్టాక్ రిజిస్టర్లు, ఇంధన నాణ్యత, భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో ఎక్కడా కూడా డీజిల్ నిల్వలకు సంబంధించి ఎటువంటి అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు కనిపించలేదన్నారు. ఆయా సంస్థలు ప్రభుత్వ నిబంధనల మేరకు సొంత రవాణా కార్యకలాపాల కోసమే ఇంధనాన్ని వినియోగిస్తున్నట్లు నిర్ధారించడం జరిగిందని ఆయన తెలియచేశారు.

గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరాలు ప్రారంభం

శిక్షణా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త
తాడిపత్రి శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి బి.రవికుమార్‌నాయుడు ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థినీ విద్యార్థులకు గ్రంథాలయాలను పరిచయం చేయడం, పుస్తక పఠనం పట్ల ఆసక్తి కలిగించడమే ఈ విజ్ఞాన శిబిరాల ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణా తరగతులు ఏప్రిల్ 28 నుండి జూన్ 6వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గ్రంథాలయంలో గల కథల పుస్తకాలు, మహానుభావుల జీవిత చరిత్రలు, సైన్స్, క్విజ్, పురాణాలు, చరిత్ర వంటి అనేక రకాల పుస్తకాలను చదువుకొని విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. పుస్తక పఠనం వల్ల జ్ఞానంతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల విద్యాశాఖ అధికారి నాగరాజు, రిటైర్డ్ అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ హనుమంతరెడ్డి, ఎస్.వీరారెడ్డి, చంద్రశేఖర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు, రిటైర్డ్ తహశీల్దార్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థినీ విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతుల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఈ వేసవి విజ్ఞాన శిబిరాల్లో పాల్గొని గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి బి. రవికుమార్ నాయుడు కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని గ్రంథాలయానికి పంపించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

హాజరైన విద్యార్థులు

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త
సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా వుండాలని రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు సైబర్ నేరాలు, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐ మాట్లాడుత సైబర్ క్రైమ్ బారిన పడకుండా విద్యార్థులు జాగ్రత్తగా వుండాలన్నారు. అదేవిధంగా బాల్య వివాహాలకు దూరంగా వుండాలన్నారు. బాల్య వివాహాల వల్ల కలుగు అనర్థాలను విద్యార్థులకు వివరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు నిర్వహిస్తుంటే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే సోషల్ మీడియా కేసుల గురించి సిఐ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

1న లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం

శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి

పుట్లూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త
పుట్లూరు మండలం అరకటవేముల గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మే 1వతేదీన శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. అదేవిధంగా వేణుగోపాలస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాలు బుధవారం నుండి ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం విశ్వక్సే నారాధన, పుణ్యాహవాచనము, అంకురార్పణ, రక్షాబంధనము, వాస్తు హోమం, యాగశాల ప్రవేశము, ద్వారపూజ, దీపపూజ, జలాధివాసం, వేదస్వస్తి, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 30వతేదీ గురువారం ఉదయం ప్రధాన కలశారాధన, ద్వారతోర ధ్వజ కుంభారాధన, ప్రాతఃకాల గోష్టి, ధాన్యాధివాసం, మధ్యాహ్నం ప్రధాన హోమం, గరుడ మూలమంత్ర హోమము, ధ్వజస్తంభ మూలమంత్ర హోమాలు, గరుడ ధ్వజస్తంభ ఆదివాస హోమం, పంచసూక్త హోమం, పూర్ణాహుతి, వేదస్వస్తి, శాత్తుమొర్రై, తదితర పూజలు నిర్వహించనున్నారు. మే 1వతేదీ శుక్రవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠ, గరుడ విగ్రహ ప్రతిష్ఠ, మహాపూర్ణాహుతి, శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం, అనంతరం స్వామివారి గ్రామోత్సవం నిర్వహించనున్నారు. స్వామివారి కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. పెద్దఎత్తున భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

ఉచిత వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు ప్రారంభం

శిక్షణా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

యాడికి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త
యాడికి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా శిబిరాలు జూన్ 6వతేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి ఎం.మధుసూదన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ కల్పన, ఉపాధ్యాయుడు కొత్త రాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కల్పన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పుస్తకంపై బాల్య దశ నుంచే మక్కువ పెంచుకుని పుస్తకాలు చదివించడం, స్పోకెన్ ఇంగ్లీష్ మరియు కథల పుస్తకాలు చదివి వారిలోని సృజనాత్మకతను పెంపొందించుకోవాలన్నారు. కొత్త రాయుడు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు డ్రాయింగ్, చెస్, తదితర పోటీల్లో పాల్గొనాలని కోరారు. గ్రంథాలయ అధికారి మధుసూదన్ మాట్లాడుతూ అందరూ గ్రంథాలయంలోని జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు, నీతి పుస్తకాలు, యోగ పుస్తకములు, కథల పుస్తకాలు, గ్రామర్ పుస్తకాలు, క్విజ్ పుస్తకాలు, స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నిధులు లేని పదవులేల - జడ్పీటీసి కర్లి దామోదర్‌రెడ్డి ఆవేదన

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త : ప్రజలు చేత ఎన్నుకోబడి ప్రజలకు ఏమీ చేయలని ఉత్సవ విగ్రహాల్లాంటి నిధులు లేని జడ్పీటీసి, ఎంపీటిసి పదువులెందుకుని జడ్పీటీసి కుర్లి దామోదర్‌రెడ్డి ఆవేదన చెందారు.

మాట్లాడుతున్న జడ్పీటిసి దామోదర్‌రెడ్డి

స్థానిక ఎంపీడిఓ కార్యాలయ సమావేశ భవనంలో మంగళవారం ఎంపీపి తుమ్మల పర్వీన్‌భాను అధ్యక్షతన మండల పర్యవేక్షణాధికారి రాజేంద్రర్‌రెడ్డి, ఎంపీడిఓ శివరాంప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ.... జడ్పీటిసి, ఎంపీటీసిలుగా రాజ్యాంగ బద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడ్డ తమకు నిధులు కేటాయించకుండా ప్రభుత్వాలు ఉత్సవ విగ్రహాలుగా ఉంచేశాయన్నారు. నిధులు లేని ఇలాంటి పదవులు ఉండీ ఏమిప్రయోజం అన్నారు. తన ఐదు సంవత్సరాల పదవీ కాలంలో ఈ ప్రాంతఅభివృద్ధికి కేవలం రూ 30 లక్షలు అభివృద్ధి పనులు చేయటం సిగ్గుచేటుగా ఉందన్నారు. ఇకనైనా ప్రభుత్వాలు ఎంపీటిసి, జడ్పీటసిలకు నేరుగా అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి ఆ పదవులకు గౌరవం దక్కేలా చూడాలని కోరారు. అనంతరం ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు అజెండాలోని అంశాలను వివరించారు. ఎంపీపి గ్రాంట్ నిధులు ఎంత మేరకు వచ్చాయి, వాటికి ఏఏ పనులు వినియోగించారో స్పష్టం చేయాలని ఎంపీటిసి శ్రీనివాసులు కోరారు. అసుపత్రి అభివృద్ధికి వచ్చిన నిధులుపై ఎంత మేరకు ఖర్చు చేశారో వివరించాలని జడ్పీటిసి కుర్లిదామోదర్‌రెడ్డి డాక్టర్ భానుప్రకాష్‌ను ప్రశ్నించారు. త్వరలో కమిటీ సమావేశం ఏర్పాటు చేసి నిధులపై స్పష్టత ఇస్తానని తెలియచేశారు. రెవెన్యూ, విద్యుత్, ఐసిడిఎస్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్టీసి, కార్మిక శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. ఆయా శాఖల అధికారులకు నోటీసులు జారీ చేయాలని పర్యవేక్షణాధికారి రాజేంద్రర్‌రెడ్డి ఎంపీడిఓకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో డిప్యూటి ఎంపీడిఓ అంజినప్ప, ఏఓ వెంకటరమణ, వ్యవసాయ శాఖ అధికారి ఇలియాజ్ అహ్మద్, హార్టికల్చర్ ఆఫీసర్ లావణ్య, డాక్టర్ భానుప్రకాష్, ఇరిగేషన్ ఏఈ చన్నకేశవరెడ్డి, హౌసింగ్ ఏఈ అరుణ్‌కుమార్, ఏపిఓ మంజుల తదితరులు పాల్గొన్నారు.

పేరు మార్పు

నేను మంగళ వెంకటేశులు, తండ్రి పేరు మంగళ పురుషోత్తం, నివాసం ఉదిరిపికొండ గ్రామం, కుదేరు మండలం, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515711. వ్యక్తిగత కారణాల వల్ల నా పేరు **దుర్గం వెంకటేశులు** గా మార్చుకున్నాను. ఇకపై నా పేరు **దుర్గం వెంకటేశులు** గా పిలువబడును.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియ చేయడమేమనగా మా కక్షిదారురాలు అయిన శ్రీమతి గోరంట్ల వరలక్ష్మి, భర్త చంద ప్రకాష్, డోర్ నెం:1-74,B.C కాలనీ, మోపిడి గ్రామం, ఉరవకొండ మండలం అనంతపురం జిల్లా గారికి ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబందించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెంబర్ 2475/2004 తేది:07-12-2004, వ్యాత్ర దేవేంద్ర, తండ్రి దైవాదీనం, ఉరవకొండ గ్రామం మరియు మండలం గారి పేరుతో వున్న ఒరిజినల్ డాక్యుమెంట్ మోపిడి గ్రామం నుండి ఉరవకొండకు ఆటోలో పోవుచుండగా పోగొట్టుకొని పోయినది కావున తమ వద్ద ఒరిజినల్ లింక్ పత్రములు నకలు మాత్రమే వున్నవని తెలిపియున్నారు. ఈ విషయం గురించి ఉరవకొండ పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేసి వారి నుంచి ఒక సర్టిఫికెట్ పొంది ఉన్నారు.కావున ఎవరికైన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి సదరి పత్రములు గురించి గానీ ఆక్షేపణలున్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల మాకు తెలుప గోరుచున్నాము.

షెడ్యూలు

అనంతపురం రి.డి. ఉరవకొండ సబ్.డి.కు చేరిన, ఉరవకొండ గ్రామ పొలం, సదరు పంచాయతీ ఏరియా లోని ఆస్తి వివరము.

బాబు.	స. నెం.	A.C.
స.ఖ.	522-A	3.77
స.ఖ.	522-B	0.32

ఈ రెండు సర్వే నెంబర్లు ఒకే ప్లాటు, L.P No:17/86, ప్లాటు నెం.13 చెక్కుబంది : తూర్పు: ఇదే ప్లాట్ నెం.13 లో ఎం.గోపాల్ బయలు,పడమర: ప్లాట్ నెం.7, ఉత్తరం:40 అడుగుల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.12.

K.V.GIRIDHAR, Advocate, Ananthapuramu, Cell:8919697124

04ATP28_04ATP28.qxd 28-04-2026 PM 11:28 Page 1

రాయలసీమలో 102 ప్రాజెక్టులను రద్దు చేసిన చరిత్ర జగన్‌ది

- వైసీపీ రౌండ్ టేబులో సమావేశంపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం
- బీసీలకు ఎవరేం చేశారో అందరికీ తెలుసునన్న ఎమ్మెల్యే సునీత

రామగిరి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

గత ఐదేళ్లలో జగన్ రెడ్డి పాలనలో రాయలసీమలో 102 ప్రాజెక్టులు ఆగిపోయాయని.. అయినా వైసీపీ నాయకులు మాట్లాడటానికి సిగ్గుండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై వైసీపీ నిర్వహించిన రౌండ్ టేబులో సమావేశంపై ఆమె తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉండగా హంద్రీనీవా ప్రాజెక్టు కోసం ఏమీ చేయని నాయకులు ఇప్పుడు బయటకొచ్చి మాటా్లడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల గురించి మాట్లాడాలన్నా.. లేదా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడాలన్నా కనీసం ఒక అర్హత ఉండాలి అది వైసీపీకి ఎంత మాత్రం లేదన్నారు. వైసీపీ హయాంలో 12 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెడితే రాయలసీమ ప్రాజెక్టులకు కనీసం రూ.2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విభజిత ఆంధ్రప్రదేశ్‌లో రూ.20 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేశారన్నారు. హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని 1700 నుంచి 3800క్యూసెక్కులకు పెంచి అన్ని ప్రాంతాలకు నీరందిస్తుంటే వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. అసలు జగన్ హయాంలో హంద్రీనీవా ప్రాజెక్టు విషయంలో తట్టెడు మట్టి అయినా ఎత్తారా అని నిలదీశారు. మరోవైపు బీసీలను తామేదో ఉద్ధరించామన్నట్టుగా బీసీ గళం అంటూ సభలు నిర్వహించారని అసలు వైసీపీ హయాంలో బీసీలకు ఏం చేశారో చెప్పాలన్నారు. బీసీలకు మొదటి నుంచి పదవులు ఇచ్చింది, సంక్షేమ పథకాలు అందజేసింది ఒక్క తెలు గుదేశం పార్టీ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు. టీడీపీ హయాంలో ఎంత మంది బీసీలకు పదవులు వచ్చాయో వైసీపీ హయాంలో ఎంత మందికి పదవులు వచ్చాయో చూసు కోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

మాట్లాడు తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

విలేకరి హత్యను తీవ్రంగా ఖండించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో

సమాజంలో నాల్గవ స్థంభంగా పిలవబడే జర్నలిస్టులను అత్యంత కిరాతకంగా దుండగులు హత్య చేయడాన్ని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. చిత్తూరు జిల్లా వి.కోట జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డిని దుండగులు మంగళవారం నడి రోడ్డుపై హత్య చేయడం అత్యంత దుర్మా ర్గమైన, పిరికిపందల చర్యగా అభివర్ణించారు. నిత్యం ప్రజలకు, ప్రభుత్వానికి వారదిగా ఉంటూ ఎంతో ధైర్యంగా నిర్భయంగా అక్రమాలను సమాజ వెలుగులోకి తీసుకొచ్చిన ఆంధ్రజ్యోతి పాత్రికేయుడును హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. నడి బజార్లో పాత్రికేయుడిపై దాడి చేసి హత్యకు పాల్పడిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని వారు కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

.ప్రజలకు ఇబ్బంది లేకుండా, ఇందన సమస్యను పరిష్కరించండి

- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

జిల్లాలో ఇందన కొరత వల్ల వాహన దారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇందన కొరతను తగ్గించి ప్రజలను ఇందన సమస్యల నుంచి ఉపశమనం కల్పించాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకరటామిరెడ్డి సూచించారు. మంగళవారం ఆయన తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇందన కొరతకు రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతే కారణం అన్నారు.

కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఇందన సరఫరా ఎలాంటి లోటు లేదని ఒక్క ఇండెంట్ కూడా పెండింగ్‌లో లేదని చెబుతున్నారని మరి ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో మాత్రమే ఇందన కొరత ఎందుకు ఏర్పడిందని ఆయన ప్రశ్నించారు. ఇందన కొరతతో వాహన దారులు గంటల తరబడి క్యూలలో నిలబడాల్సి వస్తోందని, కొన్ని చోట్ల నో స్టాక్ బోర్డులు కనిపిస్తున్నాన్నారు. అయితే కమాండ్ కంట్రోల్ వ్యవస్థలు ఉన్నాయని చెప్పు కునే ప్రభుత్వం ఇందన కొరతను గుర్తించ లేకపోవడం ఆశ్చర్య కరమన్నారు. ప్రజల ఇబ్బందు లను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెట్రోల్, డీజిల్ సరఫరాను పునరుద్దరించాలని ఆయన డిమాండ్ చేశారు.

మాట్లాడు తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

అనంతపురం సిటీ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

పార్టీ కమిటీలలో నియమితులైన వారు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. ఇటీవల వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన గౌస్‌బేగ్ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. తనకు రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మ ఆట్లాడుతూ.. ముస్లింలకు వైసిపిలో సముచిత స్థానం కల్పించడం జరుగుతోందన్నారు. వైసిపి పాలనకు కూటమి పాలనకు తేడాను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి వీర రామకృష్ణరెడ్డి, మాజీ మేయర్ వసీం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెన్నోభిలేసు, వైసిపి నేతలు దేవాంగం రామయ్య, దామోదర్‌రెడ్డి, రాధకృష్ణ, జావిద్, మదార్‌వలి, సూర్యనారాయణరెడ్డి, బాలు, బాషాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి హంతకులను కఠినంగా శిక్షించాలి

- అనంతపురంలో జర్నలిస్టుల భారీ ర్యాలీ

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

చిత్తూరు జిల్లా వీకోట ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డిని శ్రీ గంధం మాఫియా దారుణంగా హత్య చేయడాన్ని అనంతపురం జిల్లా జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం సాయంత్రం జిల్లా ప్రెస్‌క్లబ్ నుంచి క్లాక్ టవర్ మీదుగా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందున్న మహాత్మా గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతపురం నగర జర్నలిస్టులు ఐక్యంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలో పాల్గొన్నారు. సమాజంలో నాలుగో స్తంభమైన జర్నలిస్టులను హత్య చేయడం, భయభ్రాంతులకు గురిచేయాలని సంఘ విద్రోహ శక్తులు బరితెగించడం క్షమించరాని నేరమని, నిందితులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ప్రతినిధి, సీనియర్ నాయకులు, వార్త బ్యూరో ఇన్చార్జి రాచమల్లు భోగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. వాస్తవాలను రాసిన జర్నలిస్టులపై దాడులకు పాల్పడం, హత్యలు చేయడం అత్యంత దారుణమన్నారు. జర్నలిస్టులో వృత్తి ధర్మాన్ని నిర్వహించిన సందర్భంలో వారి పైన చర్యలు తీసుకోవడానికి చట్టపరంగా వెళ్లొచ్చని, సంబంధిత యాజమాన్యాలకు తెలియజేయవచ్చని, అలా కాకుండా పట్టపగలు నడిరోడ్డు పైన కిరాతకంగా హత్యలకు పాల్పడం చూస్తుంటే ఈ సమాజం ఎటుపోతోం దన్న ప్రశ్న తలెత్తుతుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం నిందితు లను కఠినంగా శిక్షించే భవిష్యత్తులో ఇలాంటి దురాగతాలు పునరా వృతం కాకుండా చూడాలని పించారు. ఏపీయూడబ్ల్యూజే అనంతపురం జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, ఏపీ యూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేపి. కు మా ర్, ప్రజాశక్తి స్టాఫ్ రిపో ర్టర్ రవి చంద్ర మాట్లాడుతూ.. జర్నలిస్టు జగన్మోహన్‌రెడ్డి హ త్య అత్యంత కిరాతకమని, దోషులను కట్ట పరంగా కఠినంగా శిక్షించాలని డిమా ండ్ చేశారు. జర్నలిస్టులో వార్తలు రాయడం సహజవని, ప్రజాప్ర యోజనాలు దృష్ట్యా వృత్తి ధర్మాన్ని నిర్వ ర్తిస్తుంటారని, అటువంటి వారిని చట్టబద్ధంగా ఎదుర్కోకుండా, సంఘ విద్రో హసక్తులు హత్యో దంతాలకు పాల్పడం క్షమించరాన్ని నేరమన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలని, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరా రు. హంతకులను వదిలిపెట్టకుండా పోలీసు శాఖ ప్రభుత్వం సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడ బ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సభ్యుడు సనప రామకృష్ణ, స్టేట్ కౌన్సిల్ సభ్యులు రంగారెడ్డి, పూలశెట్టి చలపతి, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు రసూల్, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగేంద్రనాథ్ రెడ్డి, సామ్నా నాయకులు చౌడప్ప, సామ్నా దేవిడ్, ఆంధ్రజ్యోతి బ్యూరో ఇన్చార్జి రామకృష్ణుడు, ఏబీఎన్ న్యూస్ ఛానల్ ప్రతినిధి సురేష్, సీనియర్ జర్నలిస్టులు ప్రభాకర్ నాయుడు, బికారి, జంబుల రమేష్ రెడ్డి, బీవీ రెడ్డి, పెద్ద ఎత్తున ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

క్లాక్ టవర్ దగ్గర గాంధీ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు

జగన్మోహన్ రెడ్డి హంతకులను కఠినంగా శిక్షించాలి

- డి.ఎస్.పికి వినతిపత్రం అందజేసిన పాత్రికేయుల్చు

కదిరి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

చిత్తూరు జిల్లా వీకోట ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డిని హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని కదిరి పాత్రికేయులు డిమాండ్ చేశారు. మంగళవారం కదిరి డిఎస్పి శివ నారాయణ స్వామికి కదిరి డివిజన్ లోని పాత్రికేయులు వినతి పత్రాన్ని అందజేశారు. చిత్తూరు జిల్లాలో శ్రీగంధం మాఫియా పై జగన్మోహన్ రెడ్డి వార్తలు రాయడంతో అది జీర్ణించుకోలేక వ్యక్తులే జగన్మోహన్ రెడ్డిని కిరాతకంగా హత్య చేశారన్నారు. హత్యపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించి హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల రక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాత్రికేయులు అమృత్ రాజ్, హరి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, షబ్బీర్ రహమతుల్లా, పాత్రికేయులు పాల్గొన్నారు.

డీఎస్పీకి వినతి పత్రం అందజేస్తున్న పాత్రికేయులు

పెట్రోల్ బంక్ లను తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీలు

నిల్వలు, విక్రయాలపై ఆరా

అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 28, ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని కలెక్టరేట్ సమీపంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ను మంగళవారంజిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ జగదీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వినియోగదారులతో మాట్లాడి పెట్రోల్ దొరుకుతుందా అంటూ ఆరా తీశారు. నిన్నటి నుండి ఎలాంటి ఇబ్బంది లేకుండా దొరుకుతోంది అని తెలుపగా అవసరం మేరకు మాత్రమే పెట్రోలు, డీజిల్ కొనుగోలు చేయాలన్నారు. నిల్వ చేసుకునేలా చేయరాదని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో పెట్రోల్, డీజల్ కు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. నిన్న కూడా స్టాక్ వచ్చిందని, 24 గంటల నుంచి అదనంగా జిల్లాలో పెట్రోల్, డీజల్ స్టాక్ వస్తోందన్నారు. మంగళవారం 42 లోడ్లు సాయంత్రంలోపు వచ్చేస్తాయన్నారు. తప్పుడు సమాచారాలు ప్రచారం చేస్తూ ప్రజల్లో అలజడులు సృష్టిస్తే చర్యలు తప్పవన్న ఎస్పీ హెచ్చరించారు. అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తదితరులు వారి వెంట వున్నారు.

పోలీసులకు టీషర్టులు అందించిన జిల్లా ఎస్పీ

అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త 61 మంది పోలీసు సిబ్బందికి టీషర్ట్స్ లోయర్స్, 51 మంది సిబ్బందికి పి.టి. షూస్ మంగళవారం జిల్లా ఎస్పీ ఆఫీసు లో ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎస్పీ మాట్లాడుతూ స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బంది శారీరక దారు ఢ్యం, ఆరోగ్యం ఎంతో ముఖ్య మన్నారు. రోజువారీ విధుల్లో చురుకుదనం కోసం ఫిట్‌నెస్‌ను మెరుగుపరచుకోవాలన్నారు. పోలీసుల పనితీరులో ఫిజికల్ ఫిట్‌నెస్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ రాముడు, ఆర్ఎస్ఐ రమేష్ నాయక్, తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసులకు షూస్ అందిస్తున్న జిల్లా ఎస్పీ

మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా రూపొందించడమే లక్ష్యం

రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికి త్సజిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ రోడ్డు భద్రత సామాగ్రి పంపిణీ

పుట్టపర్తి ఏప్రిల్ 28, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లాను మాదక ద్రవ్యాల (నార్కోటిక్స్) రహిత జిల్లాగా రూపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లు సంయుక్తంగా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఎన్‌కార్డ్ (ఎన్ సి ఓ ఆర్ డి) కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , ఇతర ఉన్నతాధి.కారులతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేం దుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పాత కేసుల్లోని నిందితులపై నిరంతరం నిఘా ఉంచి, వారిని బైండోవర్ చేయాలన్నారు. అలాగే గ్రామాల్లో బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించాలని అధికారులను ఆదేశం చారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం పీఎం రాహత్ పథకానికి సంబంధించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ఆవిష్కరించారు.రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణమే ఉచితంగా, నగదు రహిత చికిత్స అందిం చడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం అన్నారు. ప్రమాదం జరిగిన మొదటి 24 గంటల (గోల్డెన్ అవర్) లోపు ఆసుపత్రిలో చేరిన వారికి అత్యవసర వైద్య సేవలు అందుతాయన్నారు. ఈ పథకం కింద ఒక వ్యక్తికి గరిష్టంగా రూ.1.5 లక్షల రూపాయల వరకు అత్యవసర చికిత్స కవర్ అవుతుందన్నారు. ఒకవేళ చికిత్స ఖర్చు 1.5 లక్షలు దాటితే, మిగిలిన మొత్తాన్ని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా వర్తింపజేస్తామని వైద్య సేవ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి వివరించారు. అనంతరం కలెక్టోట్ ఆవరణంలో జాతీయ, రాష్ట్ర రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, అత్యవసర సమయాల్లో వినియోగించడానికి వీలుగా జిల్లా పోలీసులకు రోడ్డు భద్రతా సామగ్రిని అందజేశారు. నేషనల్ హైవేస్ , ఆర్ అండ్ బి ఎస్.ఈ సంజీవరాయుడు సమకూర్చిన 245 కోన్లు, 245 రిఫ్లెక్టివ్ జాకెట్లు, 90 టార్చ్ లైట్లను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ద్వారా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఈ సంజీవ రాయుడును కలెక్టర్ అభినందించగా, సామగ్రిని అందజేసినందుకు ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో అనంతపురం అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్, డీపీఈఓ గోవింద నాయక్, ఏఈఎస్ నరసింహులు,ఆర్టీఓ కరుణ సాగర్,ఎన్టీఆర్వైద్య ఆరోగ్య సేవ సమన్వయకర్త శ్రీ దేవి, డిసిహెచ్ఎస్ మధుసూదన్,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సునీల్, కదిరి మోటార్స్ వాహన ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్, ఎన్ హెచ్ డి ఇ గిద్దయ్య, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్,

హాజరైన పోలీసు అధికారులు

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు ఘన సన్మానం

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 28 , ప్రభాతవార్త

అనంతపురం నగరంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ను మంగళవారం పలువురు ఘన సన్మానించారు. నగరంలోని ఎస్.ఆర్.సీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.శెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామానికి చెందిన మంగళ రఘు, ప్రస్తుతం బెంగళూరులో ప్రముఖ పారిశ్రామికవేత్తకు వ్యక్తిగత సలహాదారునిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలుసుకుని ముత్యాల పూసల గజమాలతో, శాలువాతో సత్కరించి, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో శెట్టూరు మం డలం టీడీపీ కన్వీనర్ టి.ఆర్. తిప్పేస్వామి, బీజేపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బంగారు మల్లారెడ్డి, టీడీపీ గ్రామ కమి టీ అధ్యక్షుడు మరియు మాజీ సర్పంచ్ మద్రిస్వామి, శెట్టూరు మండలం సింగిల్ విండో డైరెక్టర్ కాదర్ వలి, డీలర్ బొజ్జప్ప, వీరభద్ర, బాబు, అశోక్, వంశీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సురేంద్ర బాబు ను సన్మానిస్తున్న దృశ్యం

విలేకరిని హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి

- కలెక్టర్ ఎస్పీలకు వినతించిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు

పుట్టపర్తి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

చిత్తూరు జిల్లా, వీ కోట పట్టణంలో ఏబీఎన్ ఆంధ్ర జ్యోతి దినపత్రిక రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డిని అత్యంత దారుణంగా హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఏపీయూడబ్ల్యూజే శ్రీ సత్యసాయి జిల్లా శాఖ నాయకులు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లకు మంగళవారం వినతిపత్రం అందించారు. చిత్తూరు జిల్లాలో శ్రీగంధం మాఫియా పై జగన్మోహన్ రెడ్డి ఇటీవల వార్తలు వ్రాయడంతో ఇది జీర్ణించుకోలేని వ్యక్తులే జగన్మోహన్ రెడ్డిని హత్య చేసినందున, ఈ హత్య పై లోతుగా దర్యాప్తు చేసి ఇందుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. మీడియా స్వేచ కోసం భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు జరగకుండా జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే విలేకరి జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సి. పుల్లయ్య, కార్యదర్శి డి.బాబు, ఐజేయూ కౌన్సిల్ సభ్యులు ఎ.శ్రీనివాసులు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు మురళి, జిల్లా సహాయ కార్యదర్శి కుల్లాయప్ప, సీనియర్ పాత్రికేయులు శంకర్, వంశీ కృష్ణ, పెద్దన్న, రామాంజనేయులు, శివ, మహేష్, రమణ, వెంకటేశు, చలపతి, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ ఎస్పీలకు వినతిపత్రం సమర్పిస్తున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు

విద్యతోనే కురుబల అభివృద్ధిరాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

పెనుకొండ ఏప్రిల్ 28 ప్రభాతవార్త

విద్యతోనే కురుబల అభివృద్ధి సాధ్యమని,సామాజిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. కురుబలను రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. టెన్త్, ఇంటర్ లో అత్యుత్తమ మార్కులతో ప్రతిభ చాటిన కురుబ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులను జిల్లాల వారీగా ఆ సామాజిక వర్గానికి చెందిన సంఘాలు సత్కరించాలని సూచిం చారు.తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో కురుబ సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మల్లికార్జున, గౌరవ అధ్యక్షులు తట్టే అర్జున్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యనారాయణ, గుంటూరు జిల్లా అధ్యక్షులు సూర్య నారాయణ, ప్రధాన కార్యదర్శి ఏలూరు సూర్యనారాయణ, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు నీళ్లపాళ్ల రాజగోపాల్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆ సామాజిక వర్గీయులతో మంత్రి సవిత మంగళవారం సమావేశమయ్యారు. కురుబ యువత కేవలం తమ కులవృత్తికే పరిమితం కాకుండా, ఆధునిక విద్యను అందిపుచ్చుకుని అన్ని రంగాలలో రాణించాలన్నారు. కురుబలు రాజకీయంగా ఎదగాలంటే అది కేవలం విద్య, ఐక్యతతోనే సాధ్యమవుతుందన్నారు. కురుబల తమ బిడ్డల విద్యకు ప్రాధాన్యమివ్వాలన్నారు. టెన్త్, ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిభ చాటిన కురుబ సామాజిక విద్యార్థులను ప్రోత్సాహించాలి, సత్కరించాలని సూచించారు. విద్యతోనే అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండగలన్నారు. కురుబ కార్పొరేషన్ ద్వారా విద్యార్థులకు అవసరమైన ఆర్థిక సాయం, ప్రోత్సా హకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి బీసీ కుటుంబం నుంచి ఒకరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా కురుబ యువతకు ఎంఎస్ఎంఈ పార్కుల్లో వ్యాపారులుగా అవకాశమిస్తామన్నారు. ఖాదీ గ్రామీణాభివృద్ధి బోర్డు ద్వారా సబ్సిడీ రుణాలు అందజేసి, కురుబలతో గొర్రెలు, గేదెలు, కోళ్ల పెంపకం, పేపర్ ప్లేట్లు తయారీ వంటి యూనిట్లు మంజూరు చేస్తున్నామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుబలకు ప్రాధాన్యమిచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాస జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. త్వరలోనే గుడికట్ల పూజారులకు గౌరవ వేతనం అందించేలా చర్యలు తీసుంటామన్నారు. అనంతరం మంత్రి సవితను కురుబ సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కురుబ సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లికార్జున, ఆ సంఘ ప్రతినిధులు, వివిధ జిల్లాలకు చెందిన ఆ సామాజిక వర్గీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర కురువ సంఘం

రాష్ట్ర కురుబ సంఘం నాయకులతో సమావేశమైన మంత్రి సవిత

పీఎం విశ్వకర్మ పనిముట్లను ఉపయోగించుకొని జీవితాన్ని మెరుగుపరచుకోవాలి

పరిశ్రమల ఏర్పాటుతోనే జిల్లా అభివృద్ధిపరిశ్రమల అనుమతి ప్రక్రియ సరళీకరణ - జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి

పి ఎం విశ్వకర్మ పథకం ద్వారా ప్రభుత్వం అందించిన పనిముట్లను ఉపయోగించుకొని లబ్ధిదారులు తమ జీవితాలను మెరుగుపరుచుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆకాంక్షించారు. మంగళవారం కలెక్టరేట్ నందు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో కలెక్టర్ బిజీబిజీగా గడిపారు. ఇందులో భాగంగా కలెక్టరేట్ లోని మినీ కన్ఫారెన్స్ హాలు నందు జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో కుదుర్చుకున్న ఒప్పందాల మేరకు జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని రకాల అనుమతులను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.పరిశ్రమల స్థాపనకు దరఖాస్తు చేసుకున్న వారికి ఖిసింగిల్ డెస్క్ పోర్టల్‌ఖి ద్వారా వేగంగా అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన "పీఎం ఈ జి పి" "పీఎం విశ్వకర్మ" అమలు తీరును సమీక్షించారు. లబ్ధిదా రులతో నేరుగా మాట్లాడి వారి యూనిట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒప్పందాలు కుదుర్చుకున్న పరిశ్రమలకు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఏపీఐఐసీ అధికారులను ఆదేశించారు.జిల్లాలో వివిధ పాలసీల కింద ప్రోత్సాహకాల కోసం దరఖాస్తు చేసుకున్న 13 పరిశ్రమలకు రాయితీలను మంజూరు చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా అభివృద్ధి సంస్థ మరియు జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 17 రకాల చేతివృత్తుల వారికి ప్రధానమంత్రి విశ్వకర్మ స్కీం కింద శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రధానమంత్రి విశ్వకర్మ ప్రోగ్రాం లో భాగంగా శిక్షణ పొందిన వారికి 15000 రూపాయల విలువ చేసే పనిముట్లు, ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా విశ్వకర్మల యొక్క ఆర్థిక అభివృద్ధి జరగటానికి, శిక్షణ పొందిన వారికి బ్యాంకుల ద్వారా లక్ష రూపాయల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన వారికి జిల్లా కలెక్టర్ చేతులమీదుగా సర్టిఫికెట్స్ ని పంపిణీ చేశారు. జిల్లాలో 7200 మందికి శిక్షణ ఇవ్వటం జరిగిందని, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి, వారి వారి విభాగాల విధంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా నేరుగా వారి ఇంటికే వారి పనిముట్లు చేర్చడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లాలో పరిశ్రమల స్థాపన, నిర్వహణకు ఇచ్చే స్థాపన అనుమతి, నిర్వహణ అనుమతి ప్రక్రియలను రాష్ట్ర ప్రభుత్వం సరళీకరించిందన్నారు. పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ సింగిల్ విండో వ్యవస్థ ద్వారా దరఖాస్తుల స్థితిని పారదర్శకంగా తెలుసుకోవచ్చనీ, పరిశ్రమల తీవ్రతను బట్టి రెడ్, ఆరెంజ్, గ్రీన్, వైట్ కేటగిరీలుగా విభజించి వేగంగా అనుమతులు జారీ చేయడం జరుగుతుందన్నారు. అర్హత ఉన్న పరిశ్రమలకు స్వయంచాలక పునరుద్ధరణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. నిర్ణీత గడువులోనే అనుమతుల ప్రక్రియ పూర్తి చేస్తామని, మరింత వేగవంతం కావడానికి పారిశ్రామికవేత్తలు దరఖాస్తు సమయంలోనే నిర్ణీత ఫీజులను వెంటనే చెల్లించాలనీ, అవసరమైన అన్ని ధ్రువపత్రాలను పూర్తిస్థాయిలో జత చేసి, నిబంధనల అనుసరణ నివేదికలను సకాలంలో సమర్పించాలన్నారు. దరఖాస్తు చేసిన తర్వాత పదే పదే మార్పులు చేయకుండా చూసుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమాలలో ఎల్ డి ఎం రమణకుమార్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజ , ఏపీఐఐసీ జడ్ఎం నాగకుమార్ కాలుష్య నియంత్రణ మండలి ఇ ఇ శశికళ, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్